క్లుప్తంగా

ఆర్థిక సాయం



మహాముత్తారం: మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన చేరాల అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి సోమవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కొర్లకుంట సింగిల్‌విండో డైరెక్టర్ మహ్మద్ అల్లాద్దీన్, మాజీ సర్పంచ్ ఆత్కూరి సమ్మయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, రాజు, సారయ్య ఉన్నారు.

పరామర్శ



మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం, పెగడపల్లి, ప్రేమ్‌నగర్ గ్రామాల్లో మృతి చెందిన పలు బాధిత కుటుంబాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారిని శ్రీపాద ట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగమల్ల శారద, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ లింగయ్య మృతి


లింగయ్య(ఫైల్)

టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పెరుమాండ్ల లింగయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్‌ని ఎంజీఎంలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. లింగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి నాయకులు సంతాపం ప్రకటించారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

మహాముత్తారం: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నీలం వేణు తన సోదరి కలికోట సుష్మను ఆదివారం ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కొర్లకుంట సమీపంలోకి బండిపైన ఉన్న బ్యాగ్ జారిపోవడంతో దానిని పట్టుకునే క్రమంలో ప్రమాదవశాత్తు సుష్మ కిందపడి తలకు తీవ్ర గాయమైంది. కుటుంబసభ్యులు వెంటనే భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

కుమార్తెలే కొడుకులై..



టేకుమట్ల(రేగొండ): కూతుళ్లే కొడుకులై తండ్రి అంత్యక్రియల్లో పాల్గొని తలకొరివి పెట్టిన సంఘటన రేగొండ మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన బండి అశోక్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడికి లావణ్య, కావ్య ఇద్దరు కుమార్తెలే కావడంతో తండ్రి చితికి నిప్పంటించి తలకొరివి పెట్టారు.

ఘనంగా హరితోత్సవం

టేకుమట్ల పోలీస్ స్టేషన్‌లో..



రేగొండ పోలీస్‌స్టేషన్‌లో..



మల్హర్: మొక్క నాటుతున్న జెన్‌కో సీఈ సిద్ధయ్య



చిట్యాల: వైన్‌పాకలో..



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు హరితోత్సవం చేపట్టారు. గ్రామాల్లో, పట్టణాల్లోని ఖాళీ ప్రదేశాల్లో, రోడ్లకు ఇరువైపుల, మొక్కలు నాటారు. మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి పంచాయతీ పరిధిలో మేడిగడ్డ బ్యారేజీ సమీపంలో ఐదు ఎకరాల స్థలంలో పార్కును జెడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి ప్రారంభించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రమంతటిని పచ్చదనంతో పెంపొందడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్


కాటారం: పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటుతున్న డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి


రామన్నగూడెంతండా పాఠశాలలో..


పలిమెల: మొక్క నాటుతున్న రేంజ్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఎంపీపీ బుచ్చక్క


మొగుళ్లపల్లిలో..


కాళేశ్వరం: పార్కును ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి


మహాముత్తారంలో..


కాళేశ్వరం: మేడిగడ్డ బ్యారేజీ వద్ద మొక్క నాటి నీరు పోస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి


మల్హర్: మల్లారంలో..


పలిమెల: మొక్కను నాటుతున్న ఏపీఓ సునీత, సర్పంచ్ చుక్కమ్మ


కాటారంలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ, ఉపసర్పంచ్


మహాముత్తారం: ములుగులపల్లిలో..


గణపురంలో..


చిట్యాల: మొక్క నాటుతున్న జెడ్పీటీసీ, ఎంపీడీఓ


మొగుళ్లపల్లి: ఎల్లారెడ్డిపల్లిలో..

బహుజన రాజ్యాధికారమే లక్ష్యం


ప్రచారం నిర్వహిస్తున్న బీఎస్పీ నాయకులు

కాటారం: బహుజన రాజ్యాధికార సాధనే బీఎస్పీ అంతిమ లక్ష్యం అని ఆ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ జనగామ రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు రామిళ్ల రాకేశ్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటా తిరుగుతూ బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. బహుజనులకు భరోసా కల్పిస్తూ బీసీలకు 70 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి అసెంబ్లీకి పంపించేలా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మండల వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ మౌలానా, కాటారం సెక్టార్ అధ్యక్షుడు బీరెల్లి మహేశ్, దామెరకుంట సెక్టార్ అధ్యక్షుడు కోడివల్లి సందస్, అజయ్, లచ్చయ్య ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ఊరూరా కదలాలి

భూపాలపల్లి రూరల్: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఊరూరా కదలాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని పుల్లూరు రామయ్యపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మాదిగలు రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్, దోర్నాల రాజేందర్, భరత్, అనిల్, సాగర్, భద్రయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బట్టు విజయ్ కుమార్

రెగ్యులరైజ్ చేయాలని వినతి

భూపాలపల్లి రూరల్: తమను రెగ్యులరైజ్ చేయాలని జిల్లా సంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కేంద్రానికి వచ్చిన గిరిజన, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేతనాలు పెంచాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి


కాటారం: బడిబాటలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు


మహాముత్తారం: మీనాజీపేటలో..


కాళేశ్వరంలో..

కాటారం: రెండు నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుణ అన్నారు. కాటారం, ప్రతాపగిరి, అల్లీపూర్, అంకుషాపూర్ గ్రామపంచాయతీల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. కాటారం రైతువేదికలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తోట జనార్దన్, జాడి మహేశ్వరీ, మహేశ్ రవీందర్‌రావు, అంగన్‌వాడీ టీచర్లు అమ్మక్క, శ్యామల, కృష్ణవేణి, శ్రీలతరెడ్డి ఉన్నారు.

మల్హర్: మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు చేర్పించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. మండలంలోని మల్లారం గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ బడిబాట నిర్వహించారు. కేంద్రంలో పిల్లలకు సిలబస్ ప్రకారం ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నిర్వహించి పాఠాలు నేర్పించడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. అలాగే అంగన్‌వాడీ టీచర్ కాంతమ్మను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లారం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, పద్మావతి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సరస్వతి, అంగన్‌వాడీ టీచర్లు రుద్రామదేవి, కాంతమ్మ, విజయ, శారద పాల్గొన్నారు.

పలిమెల: మండల కేంద్రంతో పాటు లెంకలగడ్డ, బొడాయిగూడెం కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ సెలబ్రేషన్ డే సోమవారం నిర్వహించారు. అనంతరం బడి బాట కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు రాగి లడ్డులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, పిల్లలు, తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు సుశీల, సత్యవతి, కిష్టబాయ్, నిర్మల, భారతి, శారత, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం క్లస్టర్ పరిధిలో అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్‌పై సర్పంచ్ వసంత అధ్యక్షతన సోమవారం అంగన్‌వాడీ టీచర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రీస్కూల్‌లో రెండున్నర సంవత్సరాల చిన్నారులను చేర్పించాలన్నారు. ఐదు సంవత్సరాలు నిండిన తరువాత ప్రైమరీస్కూల్‌లో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు రాణి, జ్యోతి, రమా, ఆయాలు విజయ, దివ్య, జ్యోతి, భారతి, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని గండికామారం, మహాముత్తారం, ములుగుపల్లి, మీనాజీపేట గ్రామాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలు సోమవారం ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

కమిటీ ఎన్నిక

కాటారం: మండలంలోని మేడిపల్లిలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్ తెలిపారు. ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనుబాబు ఆదేశాల మేరకు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సందీప్ పేర్కొన్నారు. అధ్యక్షుడిగా రెడ్డి అనిల్, ప్రధాన కార్యదర్శిగా పెరుమాండ్ల శివకుమార్, ఉపాధ్యక్షులుగా గుంటి హనుమంత్, అభినవేని హరీశ్, కార్యదర్శిగా రెడ్డి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా వేల్పుల రాజేందర్, కోశాధికారిగా తైనేని భిక్షపతి ఎన్నికయ్యారు. నూతన కమిటీకి సభ్యులకు నాయకులు ఎన్నిక పత్రం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రూపాటంసింగ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, రాజమౌళి, లచ్చయ్య, ప్రభాకర్, తిరుపతి, సుమన్, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని పేర్కొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్


భూపాలపల్లి రూరల్: కేక్ కట్ చేస్తున్న గండ్ర సత్యనారాయణరావు


టేకుమట్లలో..


కాటారంలో..

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

పలిమెల: మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 మంది యువకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని పార్టీ నాయకుడు శ్రీనుబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనుబాబు

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

చిట్యాల: మండలంలోని నిరుపేదలకు ఇళ్ల స్థలాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని రైతు సంఘం మండల అధ్యక్షుడు చింతల రజనీకాంత్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని అన్నారు. అనంతరం తహసీల్దార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి పట్టణంలో ఏర్పాటు చేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల నాయకులు సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు ఏర్పాటు చేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణాలకు రూ.10లక్షల ఇవ్వాలన్నారు. పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా, రైతు, కార్మిక, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 నుంచి 27 వరకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రమేష్, లక్ష్మి, కోమల, రజిత, మల్లయ్య, క్రాంతి, రాజు, రాజయ్య పాల్గొన్నారు.

కాటారం: మండలంలోని ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం, ప్రభుత్వం ద్వారా ఇళ్లు మంజూరు చేయించాలని కోరుతూ సోమవారం ప్రజా సంఘాల నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జివాకర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షలు అందించి సొంతింటి కల నెరవేరేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీకాంత్, ఇసునం మహేందర్, హకీమ్, శ్రీలత, మంగమ్మ, స్వప్న, వెంకటరమణ, సాగర్ పాల్గొన్నారు.


చిట్యాల: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


గణపురంలో..

గణపురం: అర్హులందరికీ డబుల్ బెడ్రూంలను ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎస్‌కే జానీ, ఆకుల రవి, కర్క రాజమౌళి, గడ్డం కవిత, పెరుక సునీల్, రజిత, ప్రీతి, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఉపాధ్యక్షుడు రాదారపు మల్లయ్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, నాయకులు పుట్టల మల్లయ్య, రాజశేకర్ తదితరులు ఉన్నారు.

సాక్షి
దినపత్రిక లో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో
మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి :
9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
ఏ.చంద్రశేఖర్ (ACO) : 8074606274